తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

గురువారం 20 నవంబర్ 2025 | పేజీలు : 8



## టిఆర్ఎస్ కేంద్రం ఇచ్చిన నిధులను

# పక్కదారి మళ్లించింది

# హిందుత్వమే నా శ్వాస

- కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు
- కాంగ్రెస్ వైఫల్యాలే కాషాయం సమరభేరికి శ్రీకారం
- గ్రామ పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి నిధులు కేంద్రానివే
- హిందుత్వ వాదంతోనే గడపగడపకూ తిరుగుతా..
- తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతాం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**హుజురాబాద్, నవంబర్ 19 ( జనంసాక్షి) :** హిందుత్వంతోనే తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువస్తామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. బుధవారం హుజరాబాద్ పట్టణంలోని ఓ గార్డెన్స్ లో నిర్వహించిన బూత్ కమిటీల సమావేశానికి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీజేపీ పార్టీని హిందుత్వ వాదంతోనే గడపగడప తిరుగుతూ తెలంగాణలో రామరాజ్యం తీసుకువచ్చి తిరు తామని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యలే కాషాయ సమరభేరికి శ్రీకారం అన్నారు. కేంద్రం నుండి నిధులు తీసుకునేందుకే పంచాయతీ ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో సర్పంచులు పనులు చేసి అప్పుల పాలయ్యారన్నారు. సుమారుగా ఒక్కొక్క సర్పంచ్ 50 లక్షల వరకు అప్పులు చేశారని. టిఆర్ఎస్ కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి మళ్లించారన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేస్తే పంచాయతీలకు నయా పైసా నిధులు రావని సూచించారు.

ఊళ్ళల్లో జరుగుతున్న అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతుందని. రాష్ట్రం ఏ నిధులను మంజూరు చేయడం లేదని అన్నారు. బీజేపీకి ఓటు వేసి గెలిపిస్తే పంచాయతీలు బాగుపడతాయని, గ్రామాలు అభివృద్ధి చెందుతాయి సూచించారు. ముస్లిం క్రిస్టియన్ అనే తేడా లేకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తుందని, ఎన్నికలు వస్తే ముస్లింలు బీజేపీకి ఎందుకు ఓటు వేయడం లేదని ప్రశ్నించారు. అని ముస్లింలు అంతా ఒకటై మసీదులో ప్రతిజ్ఞ చేసి బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేస్తారు అన్నారు. 12 శాతం ముస్లింలంతా ఒకటైతే తప్పు లేనిది 80 శాతం హిందువులంతా ఓటు బ్యాంకుగా మారితే తప్పేముందని ప్రశ్నించారు. కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యలపై కాషాయం సమర భేరికి శ్రీకారం చుడతామన్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఈనెల 26 సంతకాల సేకరణ నిర్వహిస్తున్నామని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.

**మార్చిలోపు మావోయిజం అంతం- కేంద్రమంత్రి బండి సంజయ్**

నక్సలైట్లు అడవుల్లో చనిపోతుంటే..అర్బన్ నక్సల్స్ పదవులు అనుభవిస్తున్నారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. అమాయక నక్సలైట్లను రెచ్చగొట్టి వాళ్ల చావులకు కారకులయ్యారని విమర్శించారు. నక్సలైట్లు చనిపోతే వాళ్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల గుండెకోత మీకేం తెలుసు? నక్సలైట్ల తుపాకీని సమర్థించిన వారు కూడా నేరస్థులే అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## నేషనల్ ఎగ్ డే సెలబ్రేషన్స్

**సిరిసిల్ల టౌన్ నవంబర్ 19 (జనంసాక్షి)**

సిరిసిల్లలోని నెహ్రూ నగర్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బివి రావు వెంకటేశ్వర హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ పుట్టినరోజు, ఎన్,ఈ,సి,సి, డే సందర్భంగా 170 మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఒక్కొక్కరికి రెండు కోడిగుడ్లను వెన్ కాబ్ బ్రాంచ్ మేనేజర్ రాజి రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, బివి రావు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, కోడుగుడ్డు లోని పోషక విలువలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకాబ్ మార్కెటింగ్ ఇన్చార్జ్ , స్టాఫ్ మరియు ఉపాధ్యాయులు రజిత, లావణ్య, ప్రవళిక, చందన,కరుణ పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందిస్తేనే ప్రజల్లో గుర్తింపు

### నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు

**మెట్ పల్లి నవంబర్ 19 (జనంసాక్షి)**



ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తేనే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు పేర్కొన్నారు. ఇటీవల పట్టణంలో మహదేవ్ ఆసుపత్రి ప్రారంభం జరగగా ఆసుపత్రి వైద్యులు దీపక్ ఆహ్వానం మేరకు బుధవారం ఆస్పత్రిని సందర్శించారు. ఆసుపత్రికి వచ్చిన సందర్భంగా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు ఆస్పత్రి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రజలకు అందించడానికి నూతనంగా ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లేకుండా వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి భవన్ ను ముట్టడించిన తెలంగాణ జాగృతి కవితక్క అరెస్టును ఖండించిన హరిప్రసాద్

### కరీంనగర్ జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 19 (జనంసాక్షి):**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి రాగానే వాటిని మర్చిపోయింది. ముఖ్యంగా సింగరేణి మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించి కార్మికులకు న్యాయం చేయాలని, అలియాస్ కార్మికులకి అవకాశం ఇవ్వాలని, సొంతంటి పథకం కచ్చితంగా అమలు చేయాలని, ఐటీ ని మినహాయింపు ఇవ్వాలని, బుధవారం రోజు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క సింగరేణి కార్మికుల పక్షాన పోరాటానికి సిద్ధపడి సింగరేణి భవన్ ముట్టడించింది. కానీ ప్రభుత్వం పోలిసులను ఆడం పెట్టుకోని ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయడం కోసం కవితక్క సింగరేణి కార్మికులను కలుపుకుని సింగరేణి భవన్ ను ముట్టడి చేస్తే అక్రమంగా అన్యాయంగా అరెస్టు చేసింది ఈ ప్రభుత్వం. జిల్లాలలో నిన్న రాత్రి నుండే సింగరేణి ఏరియాలలో వందల సంఖ్యలో జాగృతి హెచ్.ఎం.ఎస్ కార్మిక సంఘాల నాయకులను పోలిసులు అరెస్టు చేసి

మిగతా 6లో

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**సదా శివనగర్ నవంబర్ 19 (జనం సాక్షి)**

సదాశివ నగరం మండలంలోని విత్తన ఎరువుల పురుగు మందుల లైసెన్స్ కలిగిన డీలర్లను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓ లను జిల్లా వ్యవసాయ అధికారి ఏ డి ఏ ఎన్ మోహన్ రెడ్డి మీటింగ్ తీసుకోవడం జరిగింది. అందులో లెసన్స్ లేకుండా వ్యాపారాలు చేయరాదు. రైతులకు తప్పకుండా బిల్లులు ఇవ్వాలి .నాసిరకం ఎరువులు విత్తనాలు పురుగుమందులు అమ్మ రాదు పెస్టిసైడ్ లైసెన్స్ ఓఫం తప్పకుండా ఉండాలి. స్టాకు బుక్కులో దించిన తర్వాత అమ్మ వలెనుముఖ్యంగారైతులు ఎరువుల బుక్కులు ఉంటేనే సొసైటీ/ప్రైవేట్ డీలరు అమ్మ వలెను .రైతులు తప్పనిసరిగా ఎరువుల బుక్కులు తీసుకొని రావాలి. ఎక్ ప్రే అయిన పురుగు మందులు అమ్మ రాదు. నానో యూరియా యొక్క ఉపయోగాలు తెలియజేయాలి .అలాగే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. అలాగే సదాశివ నగర్ గ్రామంలోగ్రామంలో పల్లవి ఏజెన్సీ లోని రికార్డులను తనిఖీ చేశారు. ఏడిఏ ఎల్లారెడ్డి సుధా మాధురి సదాశివ నగర్ మండల వ్యవసాయ అధికారి కే ప్రజాపతి ,వ్యవసాయ విస్తీర్ణ అధికారి పి కవిత, మండలంలోని డీలర్లు రాజు ,శ్రవణ్ ,సాయి రెడ్డి ,రమేష్ రెడ్డి ,సొసైటీ విగ్నేష్ ,భరత్ భైరయ్య తదితరులు పాల్గొన్నారు





## ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలి ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్ నవంబర్ 19 (జనంసాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వేడుకలు నిర్వహించారు. మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టి, నిరుపేదల అభ్యున్నతికి వెన్ను దన్నుగా నిలిచి, ఉక్కు మహిళగా పేరుగాంచారని అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం వనపర్తి పట్టణం ఇందిరాపార్కోఆమెచిత్రపటానికిపూలమాలలువేసినివాళులర్పించారు. గరీబి హటావో అని నినందించి సీలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు సాగు భూమిని అందించి నిరుపేదల అభ్యున్నతికి పాటుబడ్డారని పేర్కొన్నారు. బ్యాంకులను జాతీయకరణ చేసి నిరుపేదలకు బ్యాంకు సేవలను అందుబాటులో తెచ్చారన్నారు. హరిత విప్లవం తీసుకొచ్చి పంటలు దిగుబడి పెంచి అన్నదాతల శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తి ఇందిరాగాంధీని ఆయన అన్నారు. ఇందిరా గాంధీ గారి కుటుంబం పూర్తిగా ప్రజాసేవకై ప్రాణాలర్పించారని ఆయన అన్నారు. ధీరశాలి అయిన ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని సూచించారు. ఈ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**మల్లాపూర్, నవంబర్19 (జనంసాక్షి)**ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని భరతమాతకుడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరాగాంధీ ప్రపంచంలోనే ఒక ఉక్కు మహిళగా అత్యధిక ప్రజాదరణ పొందిన నాయకురాలిగా పేదవారికి కూడు గూడు నీడని కల్పించి ఆర్థిక సంస్కరణ చేసి భారతదేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన ఉక్కు మహిళగా పేరుగాంచిన ది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాలలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కిషన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, మల్లాపూర్ ఏఎంసి చైర్మన్ అనితదుపుల పుష్పలత నర్సయ్య,మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, నల్ల రాజన్న ఎక్స్ ఎంపీపీ ఈట్టిది నారాయణరెడ్డి, సిరిపురం రవీందర్, బండారి రమేష్, మాట్ల సోమయ్య ఎర్ర భూమయ్య నుతుపల్లి రాజాము, పెరుమాల రాజేందర్ గౌడ్ బద్దం సుధాకర్ పంజరం మల్లేశం ఇసపెల్లి రాఘవులు,గోపిడి రాజశేఖర్ రెడ్డి, సాతరం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతవేణి శేఖర్ ఎండి రఫీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువు సంస్కారం వల్లే జీవితంలో ఎదుగుతారు

**రాయికల్ నవంబర్19 (జనం సాక్షి):**చదువు సంస్కారం కు ప్రాధాన్యత ఇచ్చిన విద్యార్థులు భావి జీవితంలో ప్రత్యేకంగా ఎదిగి అనుకున్నది సాధించ గలుగుతారని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధి కల్పన ప్రాంతీయ అధికారి బెజ్జారపు రవీందర్ అన్నారు. బుధవారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో పదవతరగతి విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, పఠనాసక్తిని పెంపొందించుకొని పాఠ్య పుస్తకాలలోని విషయాన్ని అవగాహన చేసుకొని చదవాలని సూచించారు. చదువెంత వస్తే అంత యోగ్యత ఉంటుందని విషయపరిజ్ఞానం కలవారు ఉన్నత స్థాయి విజయాలు పొందుతారని అన్నారు. మన ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని శ్రమించే తత్వం ఉన్నవారికి నిరుద్యోగ సమస్యలు ఉండవని తెలిపారు విద్యార్థులు ఒక లక్ష్యం సాధించాలనే తపన పట్టుదల తో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయం ప్రధానోపా ధ్యాయులు కాపు శ్రీనివాస్, మండల విద్యాధికారి యస్.రాఘవులు, ప్రధానో పాధ్యాయులు గట్టు రమేష్ రజిత,యస్.శోభ,రాజమహ్మద్ హాస్టల్ వార్డెన్ భన్సినాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆటో డ్రైవర్లు



**ముస్తాబాద్ నవంబర్ 19 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గం లో ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ ను చేయడం జరుగుతుంది. అందుకుగాను ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆటో యూనియన్ వాళ్ళు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ యకులుబొల్లిరామ్మోహన్,ముస్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, మాజీ సెస్ డైరెక్టర్లు ఏనుగు విజయ రామారావు, కొమ్ము బాలయ్య,ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండీ నర్సింహా రెడ్డి, యాది మల్లేష్, మాజీ జడ్పీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా,ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి,మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, ముస్తాబాద్ ఎండి నవాజ్, మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్, మాజీ కో అప్షన్ మెంబర్ అన్వర్ , పార్టీ నాయకులు కొండా శ్రీనివాస్ గౌడ్ ,పడిగే ఆంజనేయులు, కంచం నర్సింలు, బందన కల్ గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింలు, జాహింగిర్,పర్శరాములు, ఎల్లం వంగూరి దిలీప్, పార్టీ నాయకులు ముస్తాబాద్ మండల ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ



**ముస్తాబాద్ నవంబర్ 19 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన గ్రామ శాఖ అధ్యక్షులు చాకలి బాబు ఆధ్వర్యంలో జంపల్లి తిరుపతికి 25000 చెక్కును అందజేత బొమ్మల లక్ష్మణరావుకు 11 వేల చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పుల్లూరి మధు మాజీ సర్పంచ్ ఎదునూరి కిషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాకలి రమేష్ భాను హరీష్ బాల నర్సయ్య ప్రవీణ్ , పాల్గొనడం జరిగింది

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి




**చొప్పదండి, నవంబర్ 19 (జనం సాక్షి):**భారతదేశ ఉక్కు మహిళ తొలి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ గారి 108 వ జయంతి ని చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితుల్లో కూడా దేశాన్ని సమర్ధంగా పరిపాలిస్తూ గరిబీ హటావో నినాదంతో దేశంలో పేదరికాన్ని నిర్మూలించాలన్న ధృడ సంకల్పంతో పరిపాలన సాగించారు. ఆమె కాలంలోనే బ్యాంక్ ల విలీనంతో పాటు ఎన్నో సంస్కరణలు చేపట్టారు. ఇప్పటికీ దేశంలో ఆమె ప్రవేశ పెట్టిన పథకాలను అమలు చేస్తున్నారు అంటే ఆమె దూరదృష్టి చాలా గొప్పదన్నారు. కార్యక్ర˘మంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎంపీ పీ వల్లాల కృష్ణ గుర్రం రాజేందర్రెడ్డి, రాములు, మేడి సంబయ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, నవంబర్ 19 (జనం సాక్షి):**జమ్మికుంట ,ఇల్లందకుంట మండలాల లోని కూడళ్లలో బుధ వారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇంది రాగా ంధీ జయంతి వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లా డుతూ ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఈ దేశంలో అనేక మైన సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి నిరుపేద కుటుంబాలకు ఎంత గానో సాయం చేశారన్నారు. ప్రపంచ దేశాలు సైతం ఇందిరాగాంధీకి ఉక్కు మహిళ అనే బిరుదు ఇవ్వడం జరిగిందన్నారు. ఇవాళ తాను లేకున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన పేరుతో ఇందిరమ్మ ఇల్లు ప్రవేశపెట్టి ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం ఆమె ఆశ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలి



### ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**ముత్తారం నవంబర్19 జనంసాక్షి**భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టి,నిరుపేదల అభ్యున్నతికి వెన్ను దన్నుగా నిలిచి, ఉక్కు మహిళగా పేరుగాంచారని ముత్తారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు . ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ముత్తారం మండల కేంద్రలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గరీబి హటావో అని నినందించి సీలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు సాగు భూమిని అందించి నిరుపేదల అభ్యున్నతికి పాటుబడ్డారని పేర్కొన్నారు హరిత విప్లవం తీసుకొచ్చి పంటలు దిగుబడి పెంచి అన్నదాతల శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తి ఇందిరాగాంధీని ఆయన అన్నారు. ఇందిరా గాంధీ కుటుంబం పూర్తిగా ప్రజాసేవకై ప్రాణాలర్పించారని ఆయన అన్నారు. ధీరశాలి అయిన ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ బచ్చం రావు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాధం శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షు ప్రశాంత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్‌లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**సైదాపూర్ నవంబర్19( జనంసాక్షి)** సైదాపూర్ మండ లం లోని పాత బస్టాండ్ ఆవరణలో బుధ వారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు అలాగే సుధాకర్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టి, నిరుపేదల అభ్యున్నతికి వెన్ను దన్నుగా నిలిచి, ఉక్కు మహిళగా పేరుగాంచారని సీలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు భూమి ఇప్పించారు హరిత విప్లవం తీసుకొచ్చి పంటలు దిగుబడి పెంచి అన్న ప్రతి ఒక్కరం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ సహకార సంఘం అధ్యక్షులు కొత్త తిరుపతిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండారం శ్రీనివాస్ రాఘవులు రవీందర్ పడాల తిరుపతి వీరవాని సదానందం సందీప్ క్రాంతి సదానందం తదితరులు పాల్గొన్నారు

## కథలాపూర్ మండల కేంద్రంలో ఘనంగా స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి ఉత్సవాలులి



**కథలాపూర్ నవంబర్ 19 (జనం సాక్షి )**స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం రోజున కథలాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్ పంపిణీ చేసి జయంతి ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి నాగరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలో ఉక్కు మహిళగా పేరుగాంచిన ఏకైక నాయకురాలు స్వర్గీయ శ్రీ ఇంద్ర గాంధీ మాత్రమే అలాగే ఇప్పుడు ఇప్పుడు మనం బయట దేశాలకు వెళ్లి ఇందిరాగాంధీ ఆ రోజుల్లో గల్ఫ్ దేశాలతో కుదిర్చిన ఒప్పందాలు మాత్రమే ముఖ్య కారణాలుగా చెప్పక తప్పదు, అలాగే భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ సంస్కరణలు ఇందిరా గాంధీ హయాంలోనే చేపట్టడం జరిగింది, పేద బడుగు బలహీన అణగారిన ప్రజలకు,(రొట్టి, మాఖాన్),కుడు, గుడు, ఆమె పేదల అభ్యున్నతికై సుపరిపాలన అందించారని ఒకానొక సందర్భంలో అమెరికా పెత్తనాన్ని కూడా తిరస్కరించి దేశ పరిపాలనకై సొంత మేదస్సును వాడి అమలుపరచిన ధైర్యశాలి అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. జయంతి కార్యక్రమంలో, మండల్ కార్యవర్గ సభ్యుడు జవాజి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆకుల యూత్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, నాయకులు లింగారావు, అంగ మహేష్, బోదాసు నరసయ్య, ఎండి అలాగే పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న డబ్బులు ఖాతాలలో జమ చేయాలి

### బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ ఈ గంగాధర్



**ఆర్మూర్, నవంబర్ 19( జనంసాక్షి):** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో మొక్కజొన్నలను విక్రయించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డబ్బులను ఖాతా లలో జమ చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ ఈ. గంగాధర్ చెప్పారు. ఆర్మూర్ పట్టణంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లా డారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు ఆందోళన చేయడంతో ఆలస్యంగా ప్రారంభించారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో మొక్కజొన్నలను కొనుగోలు చేసి నెల రోజులు గడుస్తున్న రైతులకు డబ్బులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రబీ సీజన్ ప్రారంభమై రైతులు తిరిగి పొలంబాట పట్టారన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులకు ఫర్టిలైజర్, విత్తనాలు, కూలీల ఖర్చు కోసం డబ్బు అవసరం ఉంటుందన్నారు. మొక్కజొన్నలు విక్రయించిన డబ్బులు వస్తే రైతులకు ఆసరా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మొక్కజొన్న విక్రయించిన రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా రబీ సీజన్ ప్రారంభం అవుతున్న రైతుబంధు డబ్బులు ఖాతాలలో జమ కాలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు డబ్బులను ఖాతాలలో జమచేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. గత ఏడాది రబీలోనీ బోనస్ రూ. 500 ఇవ్వలేదన్నారు. ఈసారైనా వర్షాకాల సీజన్ లోని సన్నధాన్యాల బోనస్ డబ్బులు క్వింటాలుకు రూ. 500 చొప్పున ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో డబ్బులు రైతులకు అందజేయాలని లేనిపక్షంలో రైతులు ఆందోళన బాట పడతారని ఆయన హెచ్చరించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**కథలాపూర్ నవంబర్ 19 (జనం సాక్షి)**కథలాపూర్ మండలం రాజారాం తాండ గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ పతి నాయక్ తండ్రి భూక్యా సిరియా నాయక్ ఇటివల ప్రమాదవశాత్తూ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు మామిడిపల్లి రవి, బాలు,మండల రైతు సంగం అధ్యక్షుడు భూమరెడ్డి, రవీందర్ నాయక్, దేవేందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రవీందర్, కిరణ్, రామాంజనేయులు, దశ గౌడ్, ముజీబ్, రాజు తదితరులు ఉన్నారు



## ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




**రుద్రంగి నవంబర్ 19 ( జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం ఇందిరాగాంధీ జయంతి వేడుకలను స్థానిక నాయకులతో కలిసి వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఇందిరమ్మ గరిబీ హఠావో అనే నినాదంతో దేశంలోని ప్రతి పేద వాడి కడుపు నింపి ఆకలి తీరిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ.భారతదేశ ప్రజలకు సేవ చేయడమే జీవిత లక్ష్యంగా పేదలకు అండగా నిలిచారు.ఇందిరా గాంధీ దేశ ప్రజల మనసు గెలుచుకున్న ఉక్కు మహిళ.దేశ ఏకత్వం, సమగ్రత కోసం ఆమె చేసిన కృషి మరువలేనిది,ఇందిరమ్మ ఈ దేశానికి అందించిన సేవలు నాటితరం నాయకులకే కాదు నేటితరం నాయకులకు సైతం ఆచరణీయం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర గాంధీ ఆలోచన విధానంతో ముందుకు సాగుతున్నారు.దేశం కోసం ఇందిరమ్మ తన ప్రాణ త్యాగం చేశారు. రాష్ట్రంలో వారు అమలు చేసిన పథకాలు నేటికి అలాగే అమలు అవుతున్నాయి.గరీబీ హటావో బ్యాంకుల జాతీయ కరణ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేశారు.ఇందిరా అంటే ఇండియా గా వారు పరిపాలన చేశారు. ఇందిర గాంధీ ఆలోచనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తున్నారు.ఆనాడు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ముందుకు పోతున్నాం.ఇందిరమ్మ పేరు మీద పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి,మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, కాంగ్రెస్ నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కొమిరే శంకర్, ఎర్రం గంగ నరసయ్య, గండి నారాయణ, కేశిరెడ్డి నరసారెడ్డి,తర్రె లింగం, పల్లి గంగాధర్, సామ మోహన్ రెడ్డి, బైరి గంగ మల్లయ్య, సుర యాదయ్య, మాడిశెట్టి అభిలాష్, అక్కనపల్లి శ్రీనివాస్, దయ్యాల శ్రీనివాస్, పండుగ గంగాధర్, దాసరి గంగరాజం, మహిపాల్, దేవల రవి, సత్తయ్య, అశోక్, రత్నం ,చింటూ పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు.. నవంబర్ 25 కల్లా నోటిఫికేషన్



**ముస్తాబాద్ నవంబర్ 19 (జనం సాక్షి)** పంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకున్నది. సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాలకు రెండు రోజుల్లోగా డెడికేటెడ్ కమిషన్ 50 శాతంలోపు రిజర్వేషన్లతో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నది. ఈ రిపోర్ట్ ప్రభుత్వానికి అందిన వెంటనే. పంచాయతీరాజ్ శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపి. రిజర్వేషన్లను ఫైనల్ చేసి పబ్లిష్ చేస్తుంది. ఆ తర్వాత ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల గెజిట్ జాబితా ఇచ్చి, ఈ నెల 25వ తేదీ కల్లా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం 50 శాతంలోపు రిజర్వేషన్ల జాబితా ఉండేలా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఆ మేరకే రిజర్వేషన్లు ఖరారు చేసి పంపిస్తామని ఎన్నికల సంఘానికి ప్రభుత్వం స్పష్టం చేసింది. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన టైంలోనే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు లాంటివన్నీ సిద్ధంగా ఉన్నాయి. మరోసారి వీటిపై రివ్యూ చేసుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం ముందుకు వెళ్లనున్నది.3 విడతల్లో సర్పంచ్ ఎన్నికలు.మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలను నిర్వహిం చేలా సర్కారు ప్లాన్ చేస్తున్నది. దీంతో ఒక్కో విడత పోలింగ్‌కు ఐదు రోజులలోపే గ్యాప్ ఉండనున్నది. ఈ లెక్కన డిసెంబర్ రెండో వారంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ముగించనున్నట్లు తెలుస్తున్నది. డెడికేటెడ్ కమిషన్ పంచాయతీ ఎన్నికల కోసం గతంల ోనే రెండు విధాలుగా రిజర్వేషన్లను ఖరారు చేసింది. ఇందులో ఒకటి బీసీలకు 42 శాతం ఉండగా. ఇంకో దాంట్లో అన్ని రిజర్వేషన్లు కలిపి 50 శాతం లోపు ఉండేలా రెడీ చేసింది. అయితే ఇప్పటికే సిద్ధంగా ఉన్న 50 శాతంలోపు రిజర్వేషన్ల జాబితాను మరోసారి పరిశీలించి.. ప్రభుత్వానికి నివేదించనున్నది. వాస్తవానికి పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తుపై జరగవు. ఆయా అభ్యర్థులకు పార్టీలు మద్దతు మాత్రమే ఇస్తాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసే స్థానాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించింది.మిగతా పార్టీలపై ప్రభావం.బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ పరంగా తీసుకున్న నిర్ణయం మిగతా పార్టీలన్నింటిపై ప్రభావం చూపనున్నది. అనివార్యంగా ఇతర రాజకీయ పార్టీలు కూడా అదే మార్గాన్ని అనుసరించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి .దీనిని చట్టపరంగా 42 శాతంకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసింది. చివరకు హైకోర్టు స్టే ఇచ్చింది. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు ప్రకారం నడుచుకోవాలని సూచన చేసింది. ఈ క్రమంలో వచ్చే మార్చిలోగా పంచాయతీల్లో పాలక వర్గాలు కొలువుదీరకపోతే ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన దాదాపు రూ.3 వేల కోట్లు ల్యాప్స్ కానున్నాయి. ఫలితంగా పంచా యతీ ఎన్నికల్లో 50 శాతంలోపే రిజర్వేషన్లతో ఎన్నికలకు ప్రభుత్వం వెళ్తున్నది.

## పల్లె దావఖనకు వెళ్లే దారిలో మురికి



**పెద్ద కొడప్గల్ నవంబర్ 19 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలం లోని కాటేపల్లి గ్రామ పల్లె దావఖనకు (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) వెళ్లే దారిలో మురికి కాలువలో మురికి పేరుకుపోయి దుర్గంధ వాసన వెలువడుతుంది. దావఖానకు వచ్చే గర్భిణీ స్త్రీలు, రోగులు మురికి కాలువలో నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మురికి కాలువ నుంచి మురికి రోడ్డుపైకి వస్తుంది. సంబంధిత అధికారులు స్పందించి మురికి కాలువను శుభ్రం చేయించాలని కోరుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి ప్రదీప్‌కు తెలుపగా మురికి కాలువనుశుభ్రం చేయిస్తానని తెలిపారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**ముత్తారం నవంబర్ 19(జనంసాక్షి)** ముత్తారం మండల కేంద్రంలోని తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది.ఈ ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది.ఇందకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముత్తారం మండల కేంద్రానికి చెందిన రవీందర్ రావు అనే వ్యాపారి గతకొన్ని క్రితం కుటుంబ సభ్యులతో కలిసి హనుమకొండలో ఉంటున్నాడు.ఇంటికి తాళం వేసి ఉండడంతో ఇదే అదునుగా భావించిన దొంగలు తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు.అయితే స్థానికులు ఇంటివైపు రాగా అప్పటికే తాళాలు పగలగొట్టి తలుపులు తెరిచి ఉండటంతో విషయాన్ని ఇంటి యజమానులకు తెలిపారు.స్థానికలు ముత్తారం పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఎస్సై రవికుమార్ క్లూస్ టీంతో ఘటన స్థలాన్ని పరిశీలించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతామని ఎస్సై తెలిపారు.



## మానాల గ్రామంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**రుద్రంగి నవంబర్ 19 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలోని మానాలలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి టిఆర్ఎస్ నాయకులు, తిక్క భూమన్న, మాజీ సర్పంచ్ పీసరి తుక్కన్న . అలాగే ముదిరాజ్ సంఘ సభ్యులు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర కోఆపరేట్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని,రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని,నేడు కాంగ్రెస్ పార్టీలోచేరిన వారు నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులని అన్నారుజూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంతో రాష్ట్రంలో కొత్త శోభ వచ్చిందని,కేటీఆర్ అన్నట్లుగా ఉప ఎన్నిక రెండు సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనకు రెపరెండం. అని, పోలైన ఓట్లలో 50 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీకి అన్నారు.రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారు..

బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ,రాష్ట్రంలో శ్రీరామ్ సాగర్, జూరాల, ఓఆర్ఆర్ ,ఎయిర్పోర్ట్ వంటి అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ పార్టీ నిర్మించిందని,గత 60 సంవత్సరాలలో సుమారు 20 మంది ముఖ్యమంత్రులు చేయలేని అప్పు కేసీఆర్ పది ఏండ్లలో చేశారని కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారన్నారు.మానల గ్రామంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశాం.మక్కల కొనుగోల్లో పోడు భూముల పై వెసులు బాటు కల్పించాం.రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం.200 యూనిట్లు ఉచిత విద్యుత్,ఆర్టీసీ బస్ మహిళకు ఉచిత ప్రయాణం,ఆరోగ్య శ్రీ 10 లక్షలు వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి సుమారు 60 వేల కోట్లు రైతులకు వివిధ రూపాలలో అందించడం జరిగిందని,ముదిరాజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ బిడ్డ వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇచ్చారన్నారు.ముదిరాజాలకు ఉచిత చేప పిల్లలు పంపిణీ చేస్తున్నామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి కృషి చేయాలని పిలుపునిచ్చారు. దెయ్యాల దయ్యాల శ్రీనివాస్, అక్కెనపల్లి శ్రీనివాస్, ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెట్ పల్లి వ్యవసాయ యార్డుని సందర్శించిన ఎమ్మెల్యే డా కల్వకుంట్ల సంజయ్



**మెట్ పల్లి, నవంబర్ 19( జనం సాక్షి)**మెట్ పల్లి, కోరుట్ల లోని వ్యవసాయ మార్కెట్ యార్డులను బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు .యార్డులో నిల్వ ఉన్న మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించి అక్కడి పరిస్థితులు స్వయంగా సందర్శించారు.సందర్శనలో భాగంగా ఎమ్మెల్యే రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నమన్నారు.మొక్కజొన్న పంటను విక్రయించి 20 రోజులకు పైగా అయినా చెల్లింపులు జరగకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఎమ్మెల్యే తో వాపోయారు.ప్రభుత్వం తాజాగా అమలు చేస్తున్న కొన్ని విధానాల కారణంగా చెల్లింపులలో జాప్యం జరుగుతూ రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని రైతులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.వేలిముద్ర విధానం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి,కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సిబ్బంది, యంత్రాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని,ధాన్యం కొలిచిన వెంటనే డిజిటల్ ఎంట్రీలు పూర్తి చేసి చెల్లింపుల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.రైతులకు నష్టం కలిగించే విధానాలను వెంటనే పునఃసమీక్షించాలని అధికారులను ఆదేశించారు.అదే విధంగా మార్కెట్ యార్డులో పారిశుధ్యం, తూకం యంత్రాల పని తీరు, గోదాముల స్థితి వంటి పలు అంశాలను పరిశీలించడమైనదని, రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని విక్రయించేలా అన్ని విభాగాలూ సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు .రైతుల సమస్యల పరిష్కారం కోసం తక్షణమే ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని రైతులకి హామీ ఇచ్చారు.

## పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన




### హుజురాబాద్ గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్

**వీణవంక నవంబర్19(జనం సాక్షి)** వీణవంక హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు వీణవంక మండలంలోని ఎనిమిది జిల్లా పరిషత్ హైస్కూల్స్,కేజీబీవీ,మోడల్ స్కూల్ లలో 2025 బి 2026 సంవత్సర పదవ తరగతి చదువుతున్న 266 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ మోయిస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా రిటైర్డ్ ఆయి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యారు ్థలకు సేవా కార్యక్రమంలో చేయుటకు తల్లి పేరున మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం, టాలెంట్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించడం గత కొన్ని సంవత్సరముల నుండి సేవలు కొనసాగిస్తున్నారని,విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయి చేరుకోవాలంటే ఈరోజు బాగా చదవాలని,విద్యార్థికి చదివే ముఖ్యమని ,క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను చక్కగా చదివి మంచి ఫలితాలు తీసుకురావాలని సూచించారు. గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ 2011 నుంచి ప్రభుత్వ పాఠశాల సెక్టార్లలో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇస్తున్నామని అందులో భాగంగా ఈ సంవత్స రము10,000 పరీక్ష ప్యాడ్లు విద్యార్థులకు అందించడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

### లైఫ్ హాస్పిటల్ భాను రామగిరి సహకారంతో




**ఆర్మూర్, నవంబర్ 19 ( జనంసాక్షి)**బీలయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ ఆధ్వర్యంలో లైఫ్ హాస్పిటల్ డాక్టర్ భాను రామగిరి సహకారంతో వేంకటేశ్వర కళ్యాణ మండపం జండా గల్లిలో బుధవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లైఫ్ హాస్పిటల్ భాను రామగిరి హాజరై మాట్లాడుతూ రక్త పరీక్షలో షుగర్,కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్న వారు ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ హెల్త్ క్యాంప్ నిర్వహించడానికి సహకరించిన లైఫ్ హాస్పిటల్ యాజమాన్యానికి, స్టాఫ్ కి కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 200 మంది పరీక్షలు చేయించుకోవడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ లీడర్ శ్రీనివాస్,కోశాధికారి గోపికృష్ణ,లయన్స్ ప్రతినిధులు చేపూరు గణేష్,గుజరాతి ప్రకాష్, అల్జాపూర్ రాజేష్,బారడ్ బాలాజీ రావు,దాచేపల్లి సంతోష్ లు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలను మొక్కులు చెల్లించుకున్న

### స్వర్గీయ పాడి సుధాకర్ రెడ్డి వారసులు



**వీణవంక నవంబర్ 19 (జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంలోస్వర్గీయ పాడి సుధాకర్ రెడ్డి వారసులు స్వంత గ్రామం వీణవంక గ్రామ దేవతలైన పోచమ్మ, మైసమ్మ,బొడ్రాయి దేవతలకు అంగరంగ వైభవంగా మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం సుధాకర్ రెడ్డి విగ్రహానికి సుధాకర్ రెడ్డి వారసులు పూలమాల వేశారు.స్వర్గీయ పాడి సుధాకర్ రెడ్డి మనవడు యఫ్ టీవీ అధినేత సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి మాట్లాడుతూ వీణవంక గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో సుఖశాంతులతో సుభిక్షంగా సకల అష్ట ఐశ్వర్యాలతో తూలు తూగాలని గ్రామ దేవతలను వేడుకున్నారు.వారి వెంట వారి కుటుంబ సభ్యులుతోపాటు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ం

## హుజరాబాద్ తరలి వెళ్ళిన కథలాపూర్ బిజెపి నాయకులు



**కథలాపూర్ నవంబర్ 19 (జనం సాక్షి )**కథలాపూర్ మండల బీజేపీ నాయకులు బుధవారం రోజున హుజురాబాద్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళనానికి మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో తరలి వెళ్లిన భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల బూత్ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

## అప్పుల బాధ భరించలేక బావిలో దూకి మహిళ ఆత్మహత్య



**మల్లాపూర్, నవంబర్19 (జనంసాక్షి)** అప్పుల బాధ భరించలేక బావిలో దూకి మ మహిళహిళ ఆత్మహత్య ఘటన మల్లాపూర్ మండలం వెంకట్రావుపేట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పెనుకుల రాజా గంగు (55) బోయ కులం పిల్లల పెళ్లికి అప్పుల బాధలు భరించలేక మనస్థాపం చెంది మధ్యాహ్నం నుండి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం గ్రామ శివారులోని కోమటి రెడ్డి వెంకట్రెడ్డి వ్యవసాయ బావిలో దూకి నీటిలో మునిగి ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. మృతురాలీ కూతురు బోగ సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా కే రాజు ఎస్సై మల్లాపూర్ తెలిపారు .

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



వేములవాడ, నవంబర్ 19 (జనంసాక్షి):
ఉక్కు మహిళ, భారత తొలి మహిళా ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహంకాళి గుడి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ సేవలను, ఆమె గొప్ప నాయకత్వాన్ని స్మరించుకున్నారు. భారత నారీ శక్తికి ప్రతీకగా నిలిచిన ఇందిరాగాంధీ విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని నడిపిన ధీర నాయకురాలని నాయకులు చెప్పారు. సంక్షోభాలను సవాళ్లుగా స్వీకరించి దేశ ప్రగతికి చెరగని ముద్రవేశారని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రతి ఒక్కరికీ గూడు కల్పించాలని ఇందిరాగాంధీ కలగన్నందున ఇందిరమ్మ ఇళ్ల ప్రాముఖ్యతను వివరించారు. బ్యాంకులను జాతీయీకరణ చేసి సామాన్యులకు బ్యాంకు సేవలు అందుబాటులోకి తెచ్చిన ఘనత ఆమెదేనని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు అందించగా, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే లక్ష్యంతో పేదల కళ్లల్లో ఆనందం నింపే కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీగా, గాంధీ కుటుంబం ఎప్పుడూ ప్రజల పక్షాన నిలిచిందని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి పేదల సంక్షేమానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు బింగి మహేష్, కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, పులి రాంబాబు, ఇప్పపుల అజయ్, తోట రాజు, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమేందర్, వస్తాది కృష్ణ, సాబీర్, కోయల్ కార్ మస్తాన్, కోలకాని రాజు, నాగుల రాము, నాగుల విష్ణు, అబ్దుల్ రజాక్, సాయిని అంజయ్య, కట్కూరి శ్రీనివాస్, అంబాటి చందు, న్యాత నవీన్, బోందిల మహేష్, ఇర్ఫాన్, షహీద్, మరిపెల్లి రాజు, మైలారం రాము, రమేష్, పోకల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి భవన్ ను ముట్టడించిన తెలంగాణ జాగృతి కవితక్క అరెస్టును ఖండించిన హరిప్రసాద్

**కరీంనగర్ జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**

స్టేషన్ తరలించాడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ప్రభుత్వం సింగరేణి కార్మికుల ఇబ్బందులను వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేయకుండా జాగృతి, హెచ్.ఎం.ఎస్. నాయకులను అరెస్టు చేయడం అంటేనే వారి పిరికి తనానికి నిదర్శనమని ప్రభుత్వం జాగృతి నాయకులను అరెస్టు చేసినంత మాత్రాన ఈ పోరాటం ఆగుతుంది అనుకుంటే ప్రభుత్వ మూర?త్వామే అవుతుంది. కవితక్క అరెస్ట్ లకు భయపడే నాయకురాలు కాదని కార్మికులకు న్యాయం జరిగే వరకు కవితక్క ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిందని తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## మండలంలోని గ్రామాలలో ని బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**కథలాపూర్ నవంబర్ 19 (జనం సాక్షి )**
కథలాపూర్ మండల గంభీర్ పూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకుడు బుస రమేష్ తండ్రి బుస చిన్న గంగా రెడ్డి గారు ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను మరియు పోసానిపెట్ గ్రామానికి చెందిన జౌడీ రఘుపతి రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట మాజీ ఎంపీపీ రేవతి గారు సీనియర్ నాయకులు మామిడిపల్లి రవి, కిరణ్ రావు, భూమ రెడ్డి, శేఖర్, జవ్వాజి శ్రీనివాస్, సత్యం, సాగర్ రావు, గండి తిరుపతి, గంగాధర్, కిరణ్, రామాంజనేయులు, దశ గౌడ్, ముజీబ్, రాజు తదితరులు ఉన్నారు.







## జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు స్థల పరిశీలన

**సదా శివనగర్ నవంబర్ 19(జనం సాక్షి)**
24, 25 తేదీల్లో జిల్లాస్థాయి ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ సంబంధించి సదాశివ నగర్ మండలంలోని పద్మజి వాడి %ఇ% రోడ్ వద్ద గల Spring fields High school లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి గౌరవ రాజు , జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామారెడ్డి , మండల విద్యాధికారులు యోసేపు , శ్రీహరి . రాజు , మరియు కాంప్లెక్స్ హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి పాఠశాల డైరెక్టర్లు భద్రప్ప , గోపాల్ రెడ్డి,%జన్రా% నందు రావు పాల్గొన్నారు .

## 'ఖని'లో ఘనంగా ఎల్ఐసీ ఆవిర్భావ దినోత్సవం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) రామగుండం శాఖ స్థాపించి 38 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక కార్యక్రమంలో కరీంనగర్ సీనియర్ డివిజనల్ మేనేజర్ శివనాగప్రసాద్ మొదటగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జీవిత బీమా సంస్థ దేశంలోనే అగ్రగామి సంస్థ అన్నారు.కోట్లాది కుటుంబాలకు ఆర్థిక భద్రతను అందించే ప్రజల నమ్మక సంస్థగా ఎల్ఐసీగా నిలిచిందని పేర్కొన్నారు.కార్యక్రమంలో అధికారులు బట్టారి ఆంజనేయులు,కట్టా శ్రీనివాస్, శంకరయ్య, బత్తుల మహేష్, వర్ధినేని అవినాష్‌రావు, శివకుమార్, వికాసాధి కారులు ఎల్వి రమణారెడ్డి, పి.రవీందర్ రెడ్డి, పి.శ్రీనివాస్, డి.లక్ష్మారెడ్డి, ఏజెంట్ల సంఘం నాయకులు జనగామ సదయ్య, కటకం సతీష్, అంబాల బాబు, చింతల శ్రీనివాస్, జె.వి.రమణారావు, గుడికందుల రవి, భాస్కర్ల కుమారస్వామి, ఎస్.రమేష్, చింతం శ్రీనివాస్, మిట్ట సత్యం, కందుల శ్రీనివాస్, ఐ.శ్రీనివాస్, వి.తిరుపతిరెడ్డి,ఆర్. రవి,పి.నగేష్, కే.శ్రీధర్, ఎండి నిజాముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.





## మరోసారి బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**సదా శివనగర్ నవంబర్ 19 (జనం సాక్షి)**
అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక మరోసారి మోసానికి పాల్పడుతున్నారని బీసీ నాయకులు ఆరోపించారు. బుధవారం పలువురు బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలు పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పడం బీసీలను వంచించడమే అన్నారు. బీసీ రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయడంలో వైఫల్యం చెందిన కాంగ్రెస్ పార్టీ తిరిగి స్థానిక సంస్థలకు పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని వారి ఆరోపించారు.ఎన్నికలకు ముందు బడుగు బలహీన వర్గాల ఓట్ల కోసం అధికారం చేపట్టిన తర్వాత ఇతరుల మీద నెపం నెట్టేసి చేతులు దులుపుకుంటున్నరూ. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అన్ని వర్గాలను మోసం చేసిన విధంగానే బీసీలను కూడా మోసం చేశారని ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు జిల్లా బీసీ నాయకుడు కళాలి సాయ గౌడ్, రజక సంఘం జిల్లా నాయకుడు చాకలి లింగం ,ఆర్య క్షత్రియ సంఘం నాయకుడు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం



**పెద్ద కొడప్గల్ నవంబర్ 19 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బుధవారం బీజేపి పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. మండల అధ్యక్షులు మల్లయల సుభాష్ మాట్లాడుతూ.. 21వ విడత కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద అర్హత కలిగిన రైతుల ఖాతాలలో జమ చేయటం జరిగిందని తెలిపారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది 6000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుందని, ఈ మొత్తాని మూడు విడతలుగా 2 వేల రూపాయల చొప్పున రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ పంతులు, రాము, తానాజి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాసిల్ కార్యాలయంలో ఇసుక వేలం

సుల్తానాబాద్,నవంబర్ 19(జనంసాక్షి) :
మండలంలోని సుగ్లాం పల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను వేలం వెయ్యనున్నట్లు ఇంచార్జ్ తాసిల్దార్ అన్నపు రెడ్డి రాకేష్ తెలిపారు.అక్రమం గా నిల్వ చేసిన సుమారు 117 క్యూబిక్ మీటర్ల ఇసుకను ఈనెల 15.న సీజ్ చేయడం జరిగిందని సీజ్ చేసిన ఇసుకను 20 వ తేదీ బుధవారం రోజున తహసీల్దార్ కార్యాలయంలో బహిరంగ వేలం వేసేందుకు నిర్ణయించడం జరిగిందని ఆసక్తి గల వ్యక్తులు వేలం లో పాల్గొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక కొనుగోలు చేసుకుని తరలించుకోవచ్చునని సూచించారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**పెద్ద కొడప్గల్ నవంబర్ 19 (జనంసాక్షి):**
మండల కేంద్రంలో బుధవారం ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ ధైర్యసాహసాలు, భారత అభివృద్ధికి చేసిన కృషి చిరస్థాయిగా నిలుస్తాయనీ అన్నారు. దేశ భద్రతపైన చూపిన ప్రత్యేక శ్రద్ధ నేటి తరాలకు ఆదర్శం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్, మల్లప్ప పటేల్, పండరి, బస్వరాజ్ దేశాయ్, సంతోష్ దేశాయ్, మొగలాగౌడ్, షేక్ చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.